క్లుప్తంగా

మాజీ కార్పొరేటర్, అనుచరులపై కేసు

ఖిలా వరంగల్: బెదిరింపులకు పాల్పడిన మాజీ కార్పొరేటర్‌తోపాటు అతని ప్రధాన అనుచరులైన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మున్నీరుల్లా తెలిపారు. గత నెల 29వ తేదీన తన ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుని, సెంట్రింగ్ కర్రలు కూల్చి, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి బెదిరించారని పరకాలకు చెందిన లక్కం సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధికార పార్టీ నేత, మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్‌తోపాటు అతని ప్రధాన అనుచరులు బుడిగె చిట్టిబాబు, మినుముల భాస్కర్, పసుల రాజుకుమార్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

కార్యదర్శిపై వేటు

హసన్‌పర్తి: మండలంలోని మడిపల్లి పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌పై వేటు పడింది. విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామంలో అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ పంచాయతీ కార్యదర్శిగా చర్యలు తీసుకోలేదని భావించిన అధికారులు అతన్ని విధుల నుంచి తప్పించారు. ప్రస్తుతం జయగిరి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వెంకన్నను మడిపల్లికి సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

నేడు సదస్సు

విద్యారణ్యపురి : ప్రజ్ఞాభారతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో హంటర్‌రోడ్డులోని సత్యం కన్వెన్షన్ హాల్‌లో గురువారం సాయంత్రం 6 గంటలకు ఎమర్జింగ్ ఇండియా ఎంపవరింగ్ పీపుల్ అండ్ ఎన్‌రిచింగ్ లైవ్స్ అనే అంశంపై సదస్సును నిర్వహించనున్నట్లు జిల్లా శాఖ కోకన్వీనర్ తక్కళ్లపెల్లి బుచ్చిబాబు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చామర్తి ప్రభాకర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యావంతులు, మేధావులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రెడ్డి కృతజ్ఞత సభను విజయవంతం చేయండి

హన్మకొండ అర్బన్/హసన్‌పర్తి: భీమారంలోని కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న రెడ్డి కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్‌రెడ్డి,హసన్‌పర్తి మండల అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి టీఆర్‌కే రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు తెలిపారు. రెడ్డి సోదరులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

హన్మకొండ చౌరస్తా : అర్హత ఉన్న ప్రతి పౌరుడు విధిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీనివాసరావు కోరారు. మహాత్మాగాంధీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగ చైతన్యరథాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ఓబీసీ డిపార్ట్‌మెంట్ వైస్‌చైర్మన్‌గా మహేశ్‌బాబు

హన్మకొండ: కాంగ్రెస్ అనుబంధ ఓబీసీ డిపార్ట్‌మెంట్ జిల్లా వైస్ చైర్మన్‌గా తమ్మల మహేష్‌బాబును నియమిస్తూ ఓబీసీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ బొమ్మతి విక్రం ముదిరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి సూచనల మేరకు తమ్మలను నియమించినట్లు పేర్కొన్నారు.

ఉచిత శిక్షణ ప్రారంభం

హన్మకొండ: ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో 5 నుంచి 10 వ తరగతి చదువుతున్న నిరుపేద పిల్లలకు గణితం, ఆంగ్లంలో ఉచిత శిక్షణ తరగతులను నక్కలగుట్టలోని వివేకానంద పాఠశాలలో బుధవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెపా లక్ష్యంలో భాగంగా విద్య, ఉద్యోగ సాధికారత దిశగా ఈ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మడికొండ : గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లోకి సుమారు 150 మంది చేరారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చారు. ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ గెలుపునకు ఎన్‌టీఎఫ్ కృషి

నయీంనగర్: కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కృషి చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ఉషాకిరణ్ అన్నారు. బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఘనంగా మే డే వేడుకలు

కాజీపేట : కాజీపేట కార్మిక అడ్డాలో..



హసన్‌పర్తి : పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అశోక్



న్యూశాయంపేట : హనుమకొండ రాంనగర్‌లోని సీపీఎం కార్యాలయంలో ..



కాజీపేట రూరల్ : రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



మే డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఆయా ప్రాంతాల్లో, మండలంలోని పలు గ్రామాల్లో సీపీఎం, సీఐటీయూ, ఎంసీపీఐ(యూ), ఆల్‌షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఆవిష్కరించారు. అనంతరం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చికాగో అమరవీరులందించిన మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకై పోరాడుదామని పిలుపునిచ్చారు. ఆయా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్



వరంగల్ : కూరగాయల మార్కెట్ వద్ద జెండావిష్కరణలో పాల్గొన్న బోగి సురేష్, తదితరులు



కాజీపేట అర్బన్ : సుర్జీత్‌నగర్‌లో ..



మడికొండ : రాంపూర్ లిక్కర్ డిపోలో..



వరంగల్ చౌరస్తా: ఓంకార్ భవన్‌లో..



కేయూ క్యాంపస్ : కేయూ వద్ద..



విద్యారణ్యపురి : హనుమకొండలో టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో వెంకటరెడ్డి



హన్మకొండ చౌరస్తా: వేడుకల్లో పాల్గొన్న పెయింటర్స్ అసోసియేషన్ బాధ్యులు



నక్కలగుట్టలో జెండావిష్కరిస్తున్న నేతలు



ఖిలావరంగల్ : సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద..



నయీంనగర్ : మే డేలో పాల్గొన్న దాస్యం, సుధీర్‌కుమార్



దేశాయిపేట : జెండాను ఆవిష్కరిస్తున్న జకార్య

సంగయ్య సేవలు ఎనలేనివి



వరంగల్ : వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా కె.సంగయ్య చేసిన సేవలను ఎనలేనివని మార్కెటింగ్ శాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఇ.మల్లేశం అన్నారు. మంగళవారం రాత్రి వరంగల్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సంగయ్య ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంగయ్య తన సర్వీసులో నిజామాబాద్ జిల్లాలో పనిచేస్తున్న సమయంలో హరితహారం కార్యక్రమంలో సుమారు 10 లక్షల మొక్కలు నాటి ప్రధాని చేతుల మీదుగా అవార్డును అందుకోవడం మార్కెటింగ్‌శాఖకే గర్వకారణమన్నారు. డీఎంఓ ప్రసాదరావు, చాంబర్ ఆఫ్ కామర్స్, దడవాయి, కూరగాయల వర్తక సంఘం నాయకులు సంగయ్య సేవలను కొనియాడారు. అనంతరం సంగయ్య దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. మార్కెట్ ఉద్యోగులు రాజ్‌కుమార్, వెంకన్న, శివ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన స్తంభం ఏర్పాటు



ఖిలావరంగల్: బెస్తం చెరువులోని వెంకటేశ్వర కాలనీలో ధ్వంసమై ప్రమాదకరమైన 11కేవీ (మెయిన్‌లైన్) విద్యుత్ స్తంభాన్ని ఎట్టకేలకు తొలగించి బుధవారం నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. విరిగిన విద్యుత్ స్తంభం.. శీర్షికన సాక్షిలో సోమవారం ప్రచురితం కాగా కథనానికి విద్యుత్ ఏడీ సర్వేశ్వర్ స్పందించారు. బుధవారం కాలనీకి విద్యుత్ సిబ్బంది చేరుకుని విద్యుత్ స్తంభాన్ని తొలగించి ఆస్థానంలో నూతన స్తంభం ఏర్పాటు చేశారు.

సాక్షి ఎఫెక్ట్..

రక్తదానం..ప్రాణదానం

హన్మకొండ అర్బన్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈ.వీ శ్రీనివాసరావు అన్నారు. రెడ్‌క్రాస్‌లో రక్త నిల్వలు పూర్తిగా తగ్గిపోతున్న తరుణంలో 18 ఏళ్లు నిండిన రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఇచ్చిన పిలుపుమేరకు మే డేను పురస్కరించుకొని బుధవారం పలువురు దాతలు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఈ.వీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలను అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం తలసీమియా బాధితులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, శాశ్వత సభ్యులు ఎ.విజయకుమార్‌రావు, యస్.నవీన్‌రావు, ఈ.వీ సాత్విక, టి.యుగేందర్ రెడ్డి, లోహిత్‌రెడ్డి, రక్తదాతలు పాల్గొన్నారు.



రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రతినిధులు

అంకితభావంతో పని చేసిన ప్రభాకర్

● టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

హన్మకొండ: సీజీఎం (హెచ్‌ఆర్‌డీ) ప్రభాకర్ తన ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించారని టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి ఎన్పీడీసీఎల్ సీజీఎం హెచ్‌ఆర్‌డీ ప్రభాకర్ ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ జరిగింది. కార్యక్రమంలో సీఎండీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఏఈ నుంచి సీజీఎం స్థాయికి చేరుకున్న ప్రభాకర్ ఈ రంగానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ప్రతి ఉద్యోగి కుటుంబం కన్న ఎక్కువగా గడిపేది ఉద్యోగంలోనే అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్-విజయలక్ష్మి దంపతులను సీఎండీ, డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, వి.మోహన్ రావు, టి.సదర్‌లాల్, వి.తిరుపతి రెడ్డి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్ధన్, సీజీఎంలు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభాకర్ దంపతులను సన్మానిస్తున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, డైరెక్టర్లు

'వహకా' మ్యాగజైన్ లోగో ఆవిష్కరణ



లోగోను ఆవిష్కరిస్తున్న గీత భాస్కర్

కాజీపేట అర్బన్ : వహక డిజిటల్ మ్యాగజైన్ లోగోను మంగళవారం ఫిదా మూవీ ఫేం, డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తల్లి దాస్యం గీత భాస్కర్ హన్మకొండలో ఆవిష్కరించి మాట్లాడారు. వహకా అంటే వ అంటే వరంగల్ హ అంటే హన్మకొండ, కకాజీపేటగా ట్రిసిటీ పేరును నామకరణం చేయడం చాలా ఇన్నోవేటివ్‌గా బాగుందని అన్నారు. వహకా డిజిటల్ మ్యాగజైన్ ఉమెన్ ఎంపవర్‌మెంట్, ఇన్ఫ్యూలేంసర్ , లైఫ్ స్టైల్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్, ఈవెంట్స్ ట్రావెల్, ఫుడ్, హాస్పిటాలిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలను ఎంచుకుని ప్రచురించి ఆకట్టుకునే ఆర్టికల్స్‌తో ముందుకు రావాలని అన్నారు. ప్రతినెలా పబ్లిష్ అయ్యే మ్యాగజైన్‌ను నగరవాసులు తప్పకుండా ఆదరించాలని ప్రతినిధులు నాగార్జున, శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

రూ.58వేల విలువైన మద్యం పట్టివేత

ఖిలా వరంగల్ : అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేసి రూ.58,700ల విలువైన మద్యం స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ దయాకర్ తెలిపారు. 39వ డివిజన్ సాకరాశికుంటకు చెందిన ఎనుగందుల రాజు ఇంట్లో భారీగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్‌కు పక్కా సమాచారం మేరకు మంగళవారం అర్ధరాత్రి రాజు ఇంటిపై దాడి చేసి మద్యం స్వాధీనపర్చుకుని, నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి మిల్స్ కాలనీ పోలీసులకు కేసును అప్పగించినట్లు సీఐ తెలిపారు.

పతకాలు సాధించి పేరు తీసుకురావాలి

వరంగల్ స్పోర్ట్స్ : రాష్ట్ర , జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని హనుమకొండ డీవైఎస్‌ఓ గుగులోత్ అశోక్‌కుమార్ అన్నారు. ఈ నెల 3 నుంచి 5 వరకు హైదరాబాద్ లాలాగూడలోని రైల్వే గ్యారేజ్ గ్రౌండ్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను, మెరుగైన శిక్షణ అందించిన కోచ్ సందెల శ్యాంసన్‌లను డీవైఎస్‌ఓ బుధవారం అభినందించారు. గత నెల 22న హనుమకొండలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికైన వారిలో 48 కేజీల విభాగంలో జి. క్రాంతికుమార్, 54 కేజీల్లో ఎండీ సుల్తాన్‌నవాజు, 71 కేజీల విభాగంలో ఇ.కార్తీక్, బాలికల 52 కేజీ విభాగంలో హెచ్.స్ఫూర్తి ఎంపికయ్యారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

వరంగల్ : వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని, అన్యాయంగా కేసులు పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రశ్నించారు. బుధవారం శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 40వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ మరుపల్ల రవిపై అక్రమంగా కేసు పెట్టి అరెస్టు చేయడాన్ని ముక్తంకంఠంతో ఖండిస్తున్నామని అన్నారు. కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, సువర్ణ, మాజీ కార్పొరేటర్ భాగ్యలక్ష్మీ, ఉద్యమకారుడు నీలం రాజ్‌కిషోర్‌లు మాట్లాడారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

మడికొండ: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానంలో స్థిరపడాలని స్థానిక ఎస్సై రాజబాబు అన్నారు. మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బుధవారం హెచ్‌ఎం సంధ్యారాణి, ఎస్సై రాజబాబు, హెడ్‌కానిస్టేబుల్ జయరాజ్ విద్యార్థులను శాలువాలను కప్పి అభినందించారు.